ఆంధ్రపత్రిక చందా వివరాలు

(అడ్వాన్సు చందాతో మాత్రమే)	విజయవాడ	పట్టణాల్లో
	రూ. పై	రూ. పై
సంవత్సరం చందా ...	58–00	66–00
అర్ధ సంవత్సరం చందా ...	29–00	33–00
3 నెలల చందా ...	14–50	16–50
1 నెల చందా ...	4–88	5–60

గమనిక :– పత్రికా ముందుగా వెళ్లించివారికి పై చందాలకన్నా తక్కువ వర్తించును.

ఉదయం దినపత్రిక

30 4/39

విజయవాడ
మంగళవారం
4–12–73

THE ANDHRA PATRIKA
Regd. H. No.506

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

సంపుటం : 60
సంచిక : 238
పుటలు : 4
వెల : 16 పైసలు

మీలోని మహత్తర శక్తులు

మీలోనివెలియలేని మీలోఉత్తేజాన్ని, శక్తిని, ఆత్మశక్తిని, మనోశక్తి దివ్యదృష్టి, దివ్యజ్ఞానం, సిద్ధులు, సిద్ధులు, మీరు మొదటివైనమీలోని అనేకమహత్తర శక్తులను, "మానసిక శక్తులు" అనేపుస్తకం చదివితెలుసుకొని వాటిని పొందండి. వాటిసిద్ధికి అన్నివసతులతోను, అనేకదేశాలనిపుణుల సాధనరహస్యాలెన్నో అందున్నాయి. రచనమూర్తి, రాజాయోగిమహాత్ములు అర్థమైనట్లు మరుగునాలా సూచించబడతాయి. జ్ఞానాయామమహిమ, నక్షత్రజ్ఞానం, అనుమానాల అతీతం, జ్ఞానశక్తి వృద్ధికి మంచిదారులు, దృష్టిదోషం శ్రద్ధతీసికొని చేతలదుడులనుంచి తప్పించుకొనేసులభ మార్గాలు, యంత్రాలు వుపయోగించే ఎక్కువమహత్తరవిషయాలున్నయీపుస్తకంవెల ఒక్కటోనే రూ. 6-50 మాత్రమే. మీకింతతక్కువయోగం చేయుమహత్తరపుస్తకాన్ని, మీకొరకు సత్యకథలో చదివితే మీకోసంతమంచిది. దేశసేవకులు రుణాలు అశోక నగరు, ఏలూరు-3. ఆంధ్రకుత్రాస్తే ఎ పోస్టులో మీకోపుస్తకం పంపును

వెంగళరావుకు మరో 40 మంది మద్దతు : శ్రీ జలగం పేరునే 2రోజుల్లో ప్రధాని నిర్ణయించగలరని అభిమానుల విశ్వాసం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబర్ 3 : శ్రీ జలగం వెంగళరావును శాసన సభాకాంగ్రెసు పక్షం నాయకులుగా ప్రధానమంత్రి శ్రీమతిఇందిరా గాంధి నిర్ణయిస్తూ రెండు మూడు రోజులలో ప్రకటన చేయగలరని శ్రీ వెంగళరావు అభిమానులు ఆశిస్తున్నారు. వెంగళరావు నాయకత్వానికి వ్యతిరేకులమని మొన్న కేంద్ర నాయకుల వద్ద చెప్పిన వారిలో బలవంతంవల్ల సంతకాలు చేశాముగాని, తాము వెంగళరావుకు అనుకూలురమేనని ఇవాల్టి మధ్యాహ్నంవరకు 40 మంది శాసన సభ్యులు కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శంకర్‌దయాల్ శర్మకు జాబులు వ్రాశారు. మరో 30 మంది రేపు ఉదయం వరకు తాము వెంగళరావుకు అనుకూలురమని చెప్పగలమని తెలిపినట్లు తెలుస్తోంది.

శ్రీ వెంగళరావు పార్టుకత్వానికి వ్యతిరేకంగాను చెప్పినవారి విన్నపాలు, కాంగ్రెస్ కార్యాచరణ సమితి చెప్పిన విన్నపాలు తాము చూశామని మాజీముఖ్యమంత్రులకు కేంద్ర నాయకులు ఇక్కడ వున్నప్పుడు చెప్పారు. ఆ ప్రకారం ఆ పేరు రాకుండ వచ్చినన్ కొంచెం వారికి ఆశ వున్నది అయితా ప్రధానమంత్రి ఏది చెబితే అది ఒప్పుకుంటామని మాజీ ముఖ్యమంత్రులు ఇద్దరూ అనేశారు.

శ్రీ పి వి నరసింహారావుపై తమ వర్గం పక్షాన నాయకత్వానికి తమ తమ పేర్లు చెప్పనలేదింగా పలువురు ఒత్తిడి తెస్తున్నారు. శ్రీ ఏం ఆర్ కృష్ణ విన్న శ్రీ నరసింహారావును కలుసుకుని ఈ వేళ ఢిల్లీ వెళ్ళిపోయారు శ్రీ మాకల రామచంద్రారెడ్డి, శ్రీ జె. చొక్కారావు, శ్రీ జి. రాజారాం, శ్రీ జి. వెంకటస్వామి, శ్రీ నరసింహారావును కలుసు కొన్న ప్రముఖులలో వున్నారు.

శ్రీ జి. రాజారాం పేరును నాయకునిగా చెప్పవలసిందిగా శ్రీ మాణిక్‌రావు ప్రభృతులు శ్రీ నరసింహారావుపై ఒత్తిడి చేశారని తెలుస్తున్నది. శ్రీ వెంకటస్వామి పేరు చెప్పవలెకాని, శ్రీ కృష్ణ పేరుగాదని కొందరు వత్తిడిచేశారు. శ్రీ రామచంద్రారెడ్డి పేరు కావాలని కొందరు, శ్రీ చొక్కారావుపేరు చెప్పమని కొందరు శ్రీ నరసింహారావుకు విన్నవించారు.

సంతకాలు వద్దన్నవారు సంతకాలు చేసిన వారిచేత పేరు కాగితాలపై సంతకాలు ఏలా చేయిస్తున్నారని మొదట వెంగళరావుకు వ్యతిరేకంగా సంతకాలు చేయించిన వారు అంటున్నారు. తాము నిష్కామకర్మ చేసినట్లు, ఫలితం దైవాధీనమన్నట్లు శ్రీమతి ఇందిరా గాంధి అదేచేసి, భారాన్ని ఆమెపై వేసి శాసన సభ్యులు నిట్టూర్పులతో కూర్చున్నారు.

రాజధాని వదలి వెళ్ళకుండా మంత్రిపదవులు ఆశిస్తున్న శాసన సభ్యులు అనేక మంది ఈ వేళ శ్రీ వెంగళరావును కలుసుకుని హుట్టాడారు. వాతావరణం చెడిపోవడానికి అధిష్టాన వర్గమే కారణమని అక్టోబరులో నాయకుని వారు తలచుకున్నవారినే నలుగురితోహుట్టాడి చేసివుంటే ఇంత గందరగోళం లేదేదాగాని మొదట సంతకాలు చేయించిన నాయకులు అంటున్నారు.

కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శంకర్ దయాల్ శర్మకు, వెంగళరావుకు అనుకూలరమే వని వ్రాసిన 40 మంది లేఖలు పార్లమెంటు సభ్యుడు శ్రీ వెంకటంటి వెంకటసుబ్బయ్య ఢిల్లీపట్టుకు వెళ్ళారని తెలుస్తోంది.

వెంగళరావు వద్దని సంతకాలు చేసిన వారే స్వయంగా నాయకులను విడిగా కలుసు కున్నప్పుడు అనుకూలంగా కొందరు విన్న చెప్పారట. అటువంటివార్ల పేర్లని కేంద్ర నాయకులు జాగ్రత్తగా వ్రాసుకున్నారు.

అలాగే నిగతా అభ్యర్థులు కొందరికి వ్యతిరేకంగా కొందరు శాసన సభ్యులు చెప్పినట్లు తెలుస్తోంది.

వెంగళరావుకు బి.వి. మద్దతు: 4గురు శాసనసభ్యుల నిరసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 3 : ఆంధ్ర ప్రదేశ్ శాసనసభా కాంగ్రెసుపార్టీ నాయకత్వానికి శ్రీ వెంగళరావు అభ్యర్థిత్వాన్ని ప్రతిఘటించడానికై ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితికి చెందిన శాసనసభ్యులను సమీకరించడంలో ప్రముఖ పాత్ర వహించిన శ్రీయుతులు వసంత నాగేశ్వరరావు, పీటర్‌పాల్, వల్లా వెంకటరావు, పంతం పద్మనాభం నేడు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తన స్వార్థానికై కార్యాచరణ సమితిని ఉపయోగించుకుంటున్నారనితీవ్రవిరసతెలియజేశారు.

ఆరు అంశాల పథకాని ఆమోదించిన పిమ్మట ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి సహజమయిన మరణం పొందిందని, వారు తమ సంయుక్త ప్రకటనలో స్పష్టం చేశారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యాచరణ సమితివారు నాయకత్వ సమస్య విషయంలో ఏ అభ్యర్థినీ బలపరచరాదన్న యిష్టాగోష్ఠి నిర్ణయాన్ని అతిక్రమించి, శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సమితి పేరు చెబుతూ శ్రీ వెంగళరావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నందున, సమితిలోని అనేకమంది శాసనసభ్యులు తిరుగుబాటు జరిపి కాంగ్రెసు అధ్యక్షునికి విడిగా ఒక వినతి పత్రం సమర్పించవలసి యాధృచ్ఛికంగా ఆగింది అని వివరించారు.

వచ్చిందని కూడా వీరు పేర్కొన్నారు.

కాంగ్రెసు శాసనసభ్యులలో అతి తీవ్రమైన వ్యతిరేక భావాన్ని కలిగించటం ద్వారా శ్రీ బి. వి. సుబ్బారెడ్డి దృష్టిలో అతి బలమైన అభ్యర్థిగా ఉన్న నాయకుడు అలి బలహీనుడయిననాయకుడుగాతయారయ్యారు. శ్రీ వెంగళరావు అభ్యర్థిత్వానికిబలంఆంధ్రప్రదేశ్‌లోని మూడు భారీవాణిజ్యసంస్థలు, ఈ వాణిజ్య సంస్థలే శ్రీ బి. వి. సుబ్బారెడ్డికి బలం చేకూరుస్తున్నాయి. అనడంలో ఎట్టి సందేహం లేదు. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి పేరుతో ఏ నాయకుడయినా స్వార్థపర చర్యలకు దిగితే తాము తీవ్రంగా పోరాడగలమని కూడా వీరు హెచ్చరించారు. సమితి తరపున నాయకత్వ సమస్య విషయమై ప్రాతినిధ్యం వహించి ప్రవర్తించే అధికారం శ్రీ బి. వి. సుబ్బారెడ్డికిగాని మరే నాయకుడికిగాని లేదని వీరు స్పష్టంచేశారు.

శ్రీ వెంగళరావే అందరికీ ఆమోదయోగ్యుడయిన అభ్యర్థి అనే ప్రచారం సాగుతున్నందువలననే సమితి శాసనసభ్యులు సంతకాలు చేసిన ఒక వినతి పత్రాన్ని సమర్పించవలసి వచ్చింది. శ్రీ బ్రహ్మానంద రెడ్డి అనుచరులకు, శ్రీ పి. వి. నరసింహారావు అనుచరులకు పొత్తు అంటూ ఏదీ లేదు, కాని నాయకత్వ సమస్యపై ఇరువర్గాల భావాలూ ఒకే విధంగా ఉండటం యాధృచ్ఛికంగా ఆగింది అని వివరించారు.

సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ బ్రెజ్నేవ్ భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నవంబర్ 29 న సంయుక్త ప్రకటనపై సంతకాలు చేస్తున్న దృశ్యం

టాక్సీలకు చౌకగా పెట్రోలు సరఫరా : మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, డిసెంబరు 3 : టాక్సీలకు, ఆటోరిక్షాలకు చౌకగా పెట్రోలును సరఫరా చేయాలని రాజ్యసభలో సభ్యులు చేసిన విజ్ఞప్తిని కేంద్ర పెట్రోలియం రసాయనాల మంత్రి శ్రీ డి. పి. బారువా నేడు తిరస్కరించారు.

టాక్సీలకు ఆటోరిక్షాలకు కన్సెషన్ ధరలకు పెట్రోలు సరఫరా చేయటంవలన అనేక పరిపాలనా సంబంధమైన చిక్కులు తలయెత్తగలవనీ, పెట్రోలు వినియోగాన్ని తగ్గించాలన్న లక్ష్యానికి అనుగుణంగా వుండబోదనీ శ్రీ బారువా వివరించారు.

పెట్రోలు ధరలను తగ్గించాలని కోరుతూ దేశవ్యాపితంగా టాక్సీ డ్రైవర్లు చేస్తున్న సమ్మె విషయమై శ్రీ జె. పి. మాథుర్ ప్రతిపాదించదలచిన సావధాన తీర్మానం నోటీస్‌కు మంత్రి సమాధానం చెబుతూ పెట్రోలుపై ఆంక్షలు కొంతకాలం పొగగలవని అన్నారు.

సుప్రీంకోర్టులో నియామకాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 3: సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించబడే వ్యక్తికి పదేళ్ల సర్వీసు కలవారై వుండాలని లా కమీషన్ చేసిన సిఫారసును ప్రభుత్వం అంగీకరించినదని నేడు రాజ్యసభలో ఒక సభ్యుని ప్రశ్నకు న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే సమాధానమిస్తూ చెప్పారు.

ప్రత్యేక తెలంగాణా కోసం పోరాటం: వరంగల్ సదస్సు విజ్ఞప్తి

వరంగల్, డిసెంబర్ 3 : ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని సాధించేందుకు పోరాటాన్ని తీవ్రంచేయడానికి నిర్ణయం కావలసిందిగా నిన్న ఇక్కడ జరిగిన ప్రత్యేక తెలంగాణా సదస్సు తెలంగాణా ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

ప్రతినిధులసభ ఈ మేరకు ఒకతీర్మానాన్ని ఆమోదిస్తూ పోరాటం కొనసాగుతుందని తెలియజేసింది ప్రజల ప్రయోజనాలకు ద్రోహంచేసిన కాంగ్రెస్ శాసన సభ్యులపాత్రను తీర్మానంలో విమర్శించారు. ప్రాంతీయ సంస్థాన్ని రద్దుచేయడం, ముల్కీ నిబంధనలను, తెలంగాణా ప్రజలకు కల్పించబడిన తదితర రక్షణలను తొలగించడం తెలంగాణా ప్రజల ప్రయోజనాలను అమ్మివేయడమేనని ఇది అధికారాన్ని తిరిగి పాస్తగరం చేసుకొని ప్రజలను దోచుకోవాలనుకొనే కాంగ్రెస్‌వాదుల దుర్బుద్ధితోనే జరిగిందని తీర్మానంలో పేర్కొన్నారు

వరంగల్‌లో కాకతీయ విశ్వవిద్యాలయాన్ని వెంకొల్పాలని కోరుతూ మరొక తీర్మానాన్ని ఆమోదించారు

తెలంగాణా ప్రాంతంలో కనీవినీ ఎరుగనిదుర్భిక్ష పరిస్థితుల మూలంగా ఉత్పన్నమయిన సమస్యలను, వాటిమూలంగా ప్రజలకు కలిగిన కడగండ్లను నివారించడంలో ప్రభుత్వం విఫలమయినదని మరో తీర్మానంలోవిమర్శించారు. వాల్గుగు పంచవర్ష ప్రణాళికలు అమలు జరిపినా కూడా రైతుల పరిస్థితి మరింత దిగజారిపోతోందే కాని మెరుగుపడడంలేదన్నారు. ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధి అవేదీ అగమన గోచరంగా వున్నదని, పరువులను, నిత్యావసరాలను సరసమయిన ధరకు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలం కావడంతో బ్లాక్‌మార్కెట్ అధికమయినదనితీర్మానంలో విమర్శించారు. పారంపాడు, ప్రాజెక్టును మొదట ఉద్దేశించిన విధంగా భారీనీటి పారుదల ప్రాజెక్టుగా అమలు జరిపి, తెలంగాణాలోని ఏడుజిల్లాలకు దాని ప్రయోజనాలను విస్తరింపజేయాలని తీర్మానంలో భారత ప్రభుత్వాన్ని కోరారు. విద్యుచ్ఛక్తి రేట్లను యూనిట్‌కు 16 పైసలు పెంచుతూ విద్యుచ్ఛక్తిసంస్థ జారీచేసిన ఉత్తర్వులు ఉపసంహరించబడాలని తిరిగి ఆ ధరను యూనిట్‌కు 12 పైసలుగా చేయాలని తెలంగాణాలో రైతులపై లెవీని రద్దు చేయాలని కూడా కోరారు.

ప్రత్యేక రాష్ట్రంకోసం ప్రాణాలు విడిచిన తెలంగాణా అమర వీరులకు మరో తీర్మానంలో జోహార్లర్పించారు. విద్యుత్ ఉద్యోగుల నాయకుడు శ్రీ కాళేశ్వరరావు మృతికి సంతాపం ప్రకటించారు. ఉద్యోగుల కోర్కెల పట్ల విద్యుచ్ఛక్తి సంస్థ నిర్లక్ష్య వైఖరిని తీర్మానంలో విమర్శించారు.

వంటనూనెలకు కార్పొరేషన్

న్యూఢిల్లీ, డిసెంబరు 3: వంట నూనెలకు నూనె విత్తనాలకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించినదని నేడు లోక్‌సభలో తెలియజేయబడింది.

శనివారంనాడు ఆంధ్రప్రదేశ్ శాసనకాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెసు అధ్యక్షులు డా. శంకర్‌దయాల్‌శర్మ.

నాయకుని నిర్ణయించే అధికారం ప్రధానికి అప్పచెబుతూ శాసనసభ కాంగ్రెసుపక్షం శనివారం తీర్మానం చేసినప్పుడు దానికి అనుకూలంగా చేతులెత్తిన శాసనసభ్యులు.

భారత ఉపఖండంలో శాంతి సాధనకు భారత్ చొరవ: గుస్టావ్ హుసాక్ ప్రశంస

న్యూఢిల్లీ, డిసెంబరు 3 : భారత ఉపఖండంలో శాంతి సాధనకు మామూలు పరిస్థితులు నెలకొనడానికి భారత్ తీసుకున్న చొరవ పట్ల చెకొస్లొవాకియా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుస్టావ్ హుసాక్ సంతృప్తి ప్రకటించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో నేడు ప్రథమ ఘట్టం సంభాషణలు జరిపిన సందర్భంలో ఆయన పై విధంగా చెప్పారు. ఇద్దరు నాయకులు గంటసేపు చర్చలు జరిపారు. తమ తమ ప్రాంతాలలో గల పరిస్థితులను వారు పరస్పరం తెలుపుకున్నారు. చెకొస్లొవాకియాకమ్యూనిస్టుపార్టీప్రధాన కార్యదర్శి డాక్టర్ గుస్టావ్‌హుసాక్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిల మధ్య నేడిక్కడ ప్రథమ ఘట్టం సంభాషణలు ప్రారంభమైనవి.

శ్రీ హుసాక్ ఢిల్లీ వచ్చిన రెండు గంటలలోనే ఈ సంభాషణలు ప్రారంభించారు. శ్రీమతి గాంధికి ఆమె కార్యదర్శి శ్రీ పి. ఎన్. ధర్ తోడ్పడ్డారు. చెకొస్లొవాకియా తరపున ఒక్క హుసాక్ మాత్రమే సమావేశానికి వచ్చారు. చెకొస్లొవాకియా ప్రతినిధి వర్గం భారత్‌లో ఏడు రోజులపాటు పర్యటిస్తుంది.

ఢిల్లీలో పాలం విమానాశ్రయం వద్ద డాక్టర్ హుసాక్ ప్రభృతులకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి స్వాగతం చెప్పారు.

భారత ప్రధాని తో తాను జరిపే చర్చలు ఉభయ దేశాల మధ్య స్నేహ, సహకారాలు మరింత పటిష్టం కావడానికి తోడ్పడగలవని నమ్ముతున్నానని డాక్టర్ హుసాక్ చెప్పారు.

బహుముఖమైన, పరస్పర ప్రయోజనకరమైన సహకారం వెలకొనేందుకు గల అవకాశాలను తమ చర్చలలో పరిశీలిస్తామని ఆయన తెలిపారు.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తమ దేశం వచ్చినప్పుడు ప్రజలు ఘనస్వాగతమిచ్చారని ఆ పర్యటన మన ఉభయ దేశాల మధ్య స్నేహ సంబంధాలు పెరగడానికితోడ్పడిందని ఆయన అన్నారు.

అంతర్జాతీయ పరిస్థితిపైనా, శాంతి భద్రతలపైనా తాము ఇప్పుడు చర్చలు జరుపుతామని, చెకొస్లొవాకియా ప్రజల శుభాకాంక్షలు భారత ప్రజలకు, ప్రధానమంత్రికి తెలియజేస్తున్నానన్నారు.

భారత్, చెకొస్లొవాకియా దేశాల మధ్య చిరకాలం నుంచి స్నేహసంబంధాలు కలవని రెండు దేశాలమధ్య వేలాది మైళ్ల దూరం వున్నప్పటికి పరస్పర అవగాహన, మైత్రి వున్నందున తాము ఇక్కడకు వచ్చి సాన్నిహిత్యం పెంచుకుంటున్నామని డాక్టర్ హుసాక్ అన్నారు.

ఉభయ దేశాలమధ్య గల మైత్రిని అభివృద్ధి చేసి, బలపరచడం తమ కర్తవ్యంగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

ప్రధాని ప్రసంగం

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి డాక్టర్ హుసాక్‌కు స్వాగతమిచ్చిన సందర్భంలో ప్రసంగిస్తూ ఇలా చెప్పారు :

"చెకొస్లొవాకియా భారత్‌కు మిత్రదేశం, ఆ దేశంతో భారత్‌కు అర్థిక, రాజకీయ, సాంస్కృతిక సంబంధాలు చాలా కాలంనుంచి కొనసాగుతున్నవి. చెకొస్లొవాకియా పారిశ్రామిక సాంకేతిక రంగాలలో ఉన్నత ప్రమాణాలు సాధించింది.

చెక్ సాధించిన అభివృద్ధి నుంచి భారత దేశం సహాయం పొందుతున్నది. ఆ దేశం పరిశ్రమలకు కేంద్ర మే గాక, కళలకు కూడా నిలయమే. సాంస్కృతిక రంగంలో కూడా ఉభయ దేశాల మధ్య సంబంధాలు అభివృద్ధి చెందుతున్నవి. డాక్టర్ హుసాక్ నాయకత్వంలో చెకొస్లొవాకియా పురోగమిస్తున్నది. మేము ఇక్కడి సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషిని డాక్టర్ హుసాక్ స్వయంగా చూడగలరని భావిస్తున్నాను.

హుసాక్‌కు స్వాగతమివ్వడానికి వచ్చిన వారిలో విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, కేంద్రమంత్రులు, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాల్ శర్మ, దవుత్య ప్రతినిధులు వున్నారు.

చెక్ కమ్యూనిస్టు పార్టీ నాయకునికి త్రివిధ బలాల సైనిక దళాల గౌరవవందనం సమర్పించాయి. బాల బాలికలు పుష్పగుచ్ఛాలు బహూకరించారు.

స్వాగత కార్యక్రమం ముగిసిన తరువాత శ్రీమతి గాంధి, డాక్టర్ హుసాక్‌లు కారులో బయలుదేరి రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. విమానాశ్రయం వెలుపల కాంగ్రెస్, సి. పి. ఐ. కార్యకర్తలు హర్షధ్వానాలు తేశారు.

చెకొస్లొవాకియా ప్రతినిధివర్గంలో డాక్టర్ హుసాక్, ఉపప్రధాని జిండ్రిక్ జ్రోడ్నిక్, విదేశాంగమంత్రి బోహుస్లావ్ క్నోవెక్, లోహోలు, ఇంజనీరింగ్ శాఖమంత్రి జోసెఫ్ సైమన్, విదేశవాణిజ్య శాఖ మంత్రి అంద్రెజ బార్సెక్, ఇతర అధికారులు వున్నారు.

నేడు రేపు అధికార చర్చలు జరిగిన తరువాత 5 వ తేదీన సంయుక్త ప్రకటన పైనా ఆర్థిక ఒప్పందం పైనా శ్రీమతి గాంధి, డాక్టర్ హుసాక్‌లు సంతకాలు చేస్తారు. శ్రీ హుసాక్ రేపు రాష్ట్రపతిని కలుసుకుంటారు.

ఆయన 9 వ తేదీన స్వదేశానికి తిరిగి వెళ్లేలోగా ఆగ్రా, హైదరాబాద్, బెంగుళూరు, త్రివేంద్రం, బొంబాయి నగరాలను సందర్శిస్తారు.

మిర్యాలగూడావద్ద చక్కెర కర్మాగారం నిర్మాణం

హైదరాబాద్, డిశంబర్ 3 : ప్రభుత్వ యాజమాన్యంలో వున్న నిజాం చక్కెర కర్మాగార సంస్థకు నల్గొండ జిల్లాలోనిమిర్యాలగూడ వద్ద చక్కెర కర్మాగారాన్ని నిర్మించడానికి లైసెన్సు లభించింది. ఈ కర్మాగారంలో మొదట్లో రోజుకు 1250 టన్నుల చెరకును అడతారు. ఆ తర్వాత ఈ సామర్థ్యం రోజుకు రెండు వేల టన్నులకు పెరుగుతుంది.

1976 జనవరి– ఫిబ్రవరి మాసాలలో ఉత్పత్తి ప్రారంభమవుతుందనుకుంటున్నారు. మిర్యాలగూడా పరిసరాలలో చెరకుసంట అభివృద్ధికి నిజాంచక్కెర కర్మాగారం వారు ఒక సమగ్ర కార్యక్రమాన్ని రూపొందించారు. 150 ఎకరాలలో వారు పాతారు. కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభమయ్యేనాటికి గణనీయమయిన విస్తీర్ణంలో చెరకు సాగు కాగలదని ఆశిస్తున్నారు.

వెనుకబడిన ప్రాంతమయిన నాల్గొండ జిల్లాలో ఈ చక్కెర కర్మాగారం నిర్మాణం ఆ జిల్లా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి చెప్పుకోదగినంతగా దోహదంచగలదని ఆశిస్తున్నారు.

చమురు కొరతవల్ల 70 నౌకలు జపాన్‌నుంచి కదలలేని స్థితి

టోక్యో, డిసెంబర్ 3: ఇంధనం సరఫరాలో కోతవల్ల కనీసం 70 నౌకలు, ప్రస్తుతం జపాన్ రేవులనుంచి కదిలి వెళ్లలేని స్థితిలో వున్నాయని పెట్రోలియం, నౌకా రవాణా వర్గాలవారు నిన్న వెల్లడించారు.

సరఫరాలు 30 నుంచి 40 శాతంవరకు తగ్గిస్తున్నట్లు పెద్ద చమురు కంపెనీలు నౌకా సంస్థలకు తెలియ జేస్తున్నవని, కొన్ని సందర్భాలలో ఈ కోత నూటికి నూరుపాళ్లు కూడా వుంటున్నదని ఆ వర్గాలవారు అన్నారు.

చమురు కంపెనీలు తమ స్వంత రవాణా నౌకలకు యింధనం సరఫరా విషయంలో ప్రాధాన్యమివ్వడం కూడా ఈ కొరతకు కొంత వరకు కారణం అని వారు తెలిపారు.

చలిమంట కాగుతున్న పిల్లలపై బస్సుపోయి ఒక బాలుని మృతి

చీరాల, డిసెంబరు 3: ఆర్. టి. సి. బస్సు స్టాండ్‌వద్ద మరమ్మతుకోసం రోడ్డు ప్రక్కన నిలిపి ఉంచిన బస్సును ముందుకు నెట్టుతుండగా అది సమీపంలో చలిమంట కాగుతున్న పిల్లల పైకి దూసుకు పోయింది. ఈ ప్రమాదంలో 9 సంవత్సరాల కుంటి ముస్లిం బాలుడు మరణించాడు. మరో ఇద్దరు పిల్లలు ఎలాగో తప్పించుకుని పారిపోయారు. బస్సు డ్రైవరు తక్షణం పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. ఎ. ఎస్. ఐ. కృష్ణమూర్తి దర్యాప్తు చేస్తున్నారు.

"భారతీయ పార్లమెంట్ సభ్యుల ఆర్థిక దుస్థితి"

న్యూఢిల్లీ, డిసెంబరు 3 : మనదేశంలో పార్లమెంటుసభ్యునికి లభించే నెలసరికి వేతనం, ఇతర భత్యాలు, ఇతర సదుపాయాలు మొత్తం విలువ 5 వేల రూపాయలని వచ్చిన ఒక వార్త పట్ల నేడు లోక్‌సభలో ప్రభుత్వపక్ష సభ్యుల, ప్రతిపక్ష సభ్యులు ఆగ్రహాన్ని, చికాకును వ్యక్తం చేశారు.

సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎన్. ఎస్. మిశ్రా వేటి ఉదయం పత్రికలలో వచ్చిన ఈ వార్తను (పి. టి. ఐ. ఇచ్చినదికాదు) ప్రస్తావిస్తూ, పార్లమెంటు సభ్యుల ఆర్థికపరిస్థితిని గురించి ఈ వార్త అపోహలు రేకెత్తించేదిగా వున్నదని, పార్లమెంట్ సభ్యులు ఆర్థికంగా అత్యంత బాధాకరమైన పరిస్థితిలో వున్నారని పేర్కొన్నారు.

శ్రీ మిశ్రాతో బాటు శ్రీయుతులు భగవత్ జా ఆజాద్, ఎ. పి. శర్మ (రాం), సమర్ గుహ (సో) వెలిబుచ్చిన అభిప్రాయాలతో సభాపతి శ్రీ ధిల్లాన్ విభేదిస్తూ, ఈ విషయంలో వాస్తవాలను తాము సేకరిస్తామని, ఆ తర్వాత ఆ విశేషాలని పీఠికి వార్తలాలు తెల్పనని అడుగుతామని అన్నారు. తాము పెక్కు దేశాలు పర్యటించామని, భారతీయ పార్లమెంట్ సభ్యులకు ప్రపంచంలో అందరికన్నా తక్కువ వేతనం ముడుతున్నదని తమ అభిప్రాయమని ఆయన వివరించారు.

ఈ విషయానికి సంబంధించిన వాస్తవాలన్నింటినీ సభముందుంచడం కూడా జరుగుతుందని శ్రీ ధిల్లాన్ చెప్పారు.

పార్లమెంటు సభ్యుల వేతనం జీతం చాలా రాంగానే 5వందల రూపాయలేనని ఆయన అన్నారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పుడు వారికి 51 రూపాయల దినసరి భత్యం ఇవ్వబడుతుంది. పార్లమెంటు సభ్యులకు స్వంతంగా సంఘం ఏదీలేనందున, జీవనవ్యయంబాగా పెరిగిపోయి నప్పటికీ వేతనం పెంపుదలకోసం వారుఆందోళన చేయలేదని శ్రీ ధిల్లాన్ అనగా సభ్యులు గొల్లున నవ్వారు.

అమెరికాలో పార్లమెంటు సభ్యునికి సంవత్సరానికి 25 వేల డాలర్ల వేతనం, మార్టిడిస్ బెంజమిన్‌కార్డ్స్, కార్యదర్శులు మొదలైన సదుపాయాలన్నవి ఉన్నాయి. అక్కడి వారికి, ఇక్కడి వారికి వేతనాల విషయంలో సామ్యంతెచ్చే సమస్యలేదు. బ్రిటన్‌లో పార్లమెంటు సభ్యునికి 12 వేల రూపాయలతో సమానమైన నెలసరికి వేతనం లభిస్తుంది. కొన్ని చాలాచిన్న దేశాలలో కూడా పార్లమెంటు సభ్యుల స్థితి భారత్‌లోని వారిస్థితికంటే చాలా మెరుగ్గావుంది.

కృష్ణానదీజలాల వివాదంపై ఈ నెలాఖరుకు ట్రిబ్యునల్ తీర్పు: ఆ తర్వాత గోదావరి జలాల వివాదంపై విచారణ ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 3: కృష్ణానదీజలాల వివాదానికి సంబంధించిన (ట్రిబ్యునల్ తీర్పు సంవత్సరాంతానికి అంటే ఈ నెల ఆఖరుకు వెలువడవచ్చునని, ఆ తర్వాత గోదావరినదీ జలాల వివాదంపై ట్రిబ్యునల్ సాక్ష్య సేకరణను ప్రారంభిస్తుందని నీటి పారుదల, విద్యుచ్ఛక్తిశాఖా మంత్రి శ్రీ కె. సి. పంత్ నేడు రాజ్యసభలో చెప్పారు.

శ్రీ ఎ. జి. కులకర్ణి అడిగిన ప్రశ్నకు శ్రీ పంత్ జవాబిస్తూ, పరిష్కర్తవ్యం అనవసరం లేకుండా యీ వివాదానికి సంబంధించిన పార్టీలు పరిష్కారానికి వచ్చేటట్లు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని కూడా చెప్పారు.

కృష్ణా, గోదావరి నదీ జలాల వివాదంపై (ట్రిబ్యునల్) తీర్పు వెడలడానికి ఎంతో జాప్యం జరుగుతున్నదని శ్రీ కులకర్ణి ఫిర్యాదు చేశారు.

(ట్రిబ్యునల్) తీర్పునకు లోబడి మహారాష్ట్రలో అనేక నదీ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతి లభించవలసివుందన్నారు.

పశ్చిమ కనుమలలోని వెనుకబడిన ప్రాంతాలకు ఎంతో ప్రయోజనం కలిగే దృష్ట్యా యీ కనుమలలోని నదీ ప్రాజెక్టులను కేంద్రం చేపట్టాలని శ్రీ ఎన్. జి. గోరే చేసిన సూచనకు శ్రీ పంత్ జవాబిస్తూ, పశ్చిమ కనుమల ప్రాంతం వెనుకబడిన ప్రాంతమని అంగీకరించారు. అయితే ఆ ప్రాంతంలో ప్రాజెక్టులకు ఆ ప్రాంతాలకు చెందిన రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యతలను నిర్ణయించవలసి ఉన్నదన్నారు. ఖర్చుదృష్ట్యా ఆలోచిస్తే కొండ ప్రాంతంలోని ప్రాజెక్టులకు కొంత అధికంగానే ఖర్చు కాగలదని తక్కిన ప్రయోజనాలు యిచ్చ

గంటల పంచాంగం

శ్రీ ప్రమాదినామ సం. మార్గశిర శు. నవమి:

1973 వ సం. డిసెంబర్ 4 మంగళవారం మంగళ: శు. నవమి: రా. 7.53, పూర్వాభాద్ర వ. 1.28, వర్జ్యం : రా 11.13 మొదలు 12.51 వరకు.

1973 వ సం. డిసెంబర్ 5 బుధవారం : బుధ: శు. దశమి: రా. 7.27, ఉత్తరాభాద్ర: వ. 1.51, వర్జ్యం : రా. 1.37 మొదలు 3.11 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ప్రమాదిన సం. మార్గశిర శు. నవమి:
మంగళవారం

భారత్–సోవియట్ ఒప్పందం మీద వ్యాఖ్యలు

—:o:—

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ బ్రెజ్నేవ్ తమ దేశం తిరిగి వెళ్లిపోయారు. ఆయన ఇక్కడ ఉన్న కొద్ది రోజులలో భారత దేశం–సోవియట్ యూనియన్‌ల మధ్య ఏర్పడుతున్న ఏర్పడబోతున్న మైత్రి, సహకారాల విషయమయి ఎంతో సుహృద్భావం ఏన్నో వర్గాల జనంలో కలిగిందంటే అతిశయోక్తి కాదు రష్యా స్నేహం భారత దేశానికి మేలు కలిగిస్తుందని చాలా మంది భారతీయులు నమ్ముతున్నారు. అయితే, ఈ రెండు దేశాల మధ్య స్నేహం ఎటువంటి స్వరూపాలు దాల్చాలన్న ప్రశ్నకి సమాధానాలు ఎన్నో రకాలుగా ఉంటాయి. రాజకీయ మతాలని స్వీకరించని వారు భారత దేశం అన్ని విధాలుగానూ తన స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకొనటం అవసరం అనుకుంటారు. ఈ విషయాలని గురించి ఆలోచించే వారిలో ఇటువంటి విశ్వాసం ఉన్న వారి సంఖ్య అధికంగా ఉంటుందనిసందేహం లేకుండా చెప్పవచ్చు. భారతదేశం ప్రజాస్వామ్య పద్ధతులని అనుసరించదలచింది కనుక ఎటువంటి అభిప్రాయాల నయినా వెల్లడించే హక్కు ఈ దేశంలో ప్రతిఒక్కరికీ ఉంది. జనసంఘం నాయకుడు శ్రీ లాల్ అద్వాని భారత–సోవియట్ ఒప్పందం గురించి కొన్ని సందేహాలు వెలిబుచ్చారు. రష్యా ప్రణాళికలకి మన ప్రణాళికలని ముడిపెట్టటం అంత మంచిదికాదని ఆయన అన్నారు. భారతదేశం రష్యాకి అధికంగా ముడిసరుకు సరఫరా చెయ్యటంవలన హాని కలుగుతుందని ఆయన సూచించారు. నియంతృత్వాలకి ప్రజాస్వామ్యాలని చూస్తే ఉండే భయాలు ప్రజాస్వామ్యాలలో సాధారణంగా ఉండవు. సోవియట్ యూనియన్‌లోనే ఇటలీకి అమెరికా మొదలయిన దేశాల సహాయం పొందటానికి వెనుదియ్యని వర్గస్థితులు నేడు ఏర్పడుతున్నాయి. అంత మాత్రాన సోవియట్ యూనియన్‌లో ప్రజాస్వామ్యవ్యవస్థ ఉందని సాధారణంగా ఎవరూ అనుకోనటం లేదు. భారతదేశంలో పరిపాలన, ప్రజాస్వామ్య వ్యవస్థ సుస్థిరంగా ఉన్నంతకాలమూ బయటివారితో సహకారాన్ని తలుచుకొని భయపడనవసరం లేదు శ్రీ అద్వాని సమిష్టి సంరక్షణ గురించి కూడా మాటాడారు. దీనికి సంబంధించిన పథకాన్ని భారత ప్రభుత్వం బలపరచటం లేదని అధికారంలో ఉన్నవారు ఇన్ని సారులు చెప్తూ ఉంటే వారి మాటని శంకించటం వలన ప్రయోజనం ఏమీ ఉండపోదు. భారత దేశం ప్రపంచంలో అందరితోనూ స్నేహంగా ఉండటానికి ప్రయత్నాలు చేస్తూ ఉంటే ఏ వర్గంలోనూ చేరనవసరం ఉండదు. ఇరాన్ అయుధ బలం అభివృద్ధికీ, శ్రీ బ్రెజ్నేవ్ సూచనలకీ సంబంధం ఉందని కొందరు రాజకీయ పరిశీలకులు నమ్ముతారు. ఇరాన్ పాలకుల వైఖరులు ఎలాగా ఉన్నప్పటికీ భారత దేశం ఇరాన్‌తో స్నేహంగానే ఉండగలుగుతోంది. అదే విధంగా భారతదేశం ఆసియా ఖండంలో నేడు ఉన్న స్నేహాలు, విరోధాల ధోరణులన్నిటినీ పరిశీలించి వీలయినంత వరకూ అందరితోనూ మైత్రిని పెంచుకొనటానికి కృషి చెయ్యటం మంచిది.

పెట్రోలు ధర పెంపు వల్ల నగరాలలో బస్సులకు రద్దీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 3 : పెట్రోలు ధర పెంపువల్ల వ్యక్తిగత వాహనాల వాడకం తగ్గి, బస్సులు మొదలైనవాటి వాడకం పెరిగిందని, దీనివల్ల ముఖ్యంగా నగరాలలో బస్సులపై ఒత్తిడి పెరిగిందని నేడు లోక్‌సభలో తెలియజేయబడింది.

రోడ్‌రవాణా కార్యనిర్వాహక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదన్న, ఈ పరిస్థితిని ఎదుర్కొనే కార్యక్రమాన్ని వారే రూపొందించుకొనవలసి వున్నదని కూడా పేర్కొనబడింది.

ప్రభుత్వరంగానికి చెందిన రోడ్ రవాణా సంస్థలలో 1972 మార్చి 31 నాటికి మొత్తం 340 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టబడిందని మరొక ప్రశ్నకు లిఖితపూర్వకంగా యిచ్చిన సమాధానంలో తెలియజేయబడింది.

బలూచీ గాంధీకి లోక్‌సభ జోహార్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 3: నిన్న హత్య గావింపబడిన బలూచీగాంధి అని ప్రసిద్ధి కెక్కిన ఖాన్ అబ్దుల్ సమద్‌ఖాన్‌కు లోక్‌సభ నేడు జోహార్లర్పించింది. బలూచీ నాయకుడికి గౌరవసూచకగా సభవారు రెండు నిముషాలు మౌనం పాటించారు.

ఈ అంశం నేడు లోక్‌సభలో సభానిబంధనలకు వ్యతిరేకంగానే ప్రస్తావించినట్లు చెప్పవచ్చు. నేడు సభ ప్రారంభం కాగానే స్పీకరిస్తూ సభ్యుడు శ్రీ సమర్‌గుహ లేచి బలూచీగాంధి హత్య విషయం ప్రస్తావించి భారత స్వాతంత్ర్య సమరంలో ఆయన వహించిన ప్రముఖ పాత్ర దృష్ట్యా సభవారు బలూచీగాంధికి జోహార్లు అర్పించాలని కోరారు.

ఇటువంటి అంశాలకు మామూలుగా ఒక పద్ధతి వున్నదని సభాపతి అన్నారు. అయితే సభ్యుడు యీ విషయాన్ని ప్రస్తావించారు గనుక సభవారు బలూచీ గాంధికి జోహార్లు అర్పించవచ్చునని పేర్కొన్నారు.

ఆలూరులో బియ్యం వ్యాపారి అరెస్టు

కర్నూలు, డిశంబరు 3 : నిఘా విభాగం అధికారులు ఇక్కడకు 64, కిలోమీటర్ల దూరంలోవున్న ఆలూరులో వెంకటేశంచెట్టి దుకాణం పై దాడి చేసి రూ. 8000 విలువయిన 40 బస్తాలబియ్యాన్ని వశపరచుకున్నారు. వర్తకుని ఆయన బావ మరిదిని అరెస్టుచేసి జైలులోనిర్బంధ విడుదల చేశారు. (స్వ.వి.)

కార్మిక అశాంతివల్ల రైల్వేల్లో సరుకు రవాణాకు అంతరాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 3 : మూడునెలల క్రితంకంటే ఇప్పుడు వాగన్ల సరఫరా స్థితి కొద్దిగా మెరుగుగా వున్నప్పటికీ, రైల్వేలలో కార్మిక అశాంతివలన నిమెంటు తదితర వస్తువుల రవాణా దెబ్బతింటున్నదని రాజ్యసభలో రైల్వేమంత్రి శ్రీ ఎల్. మిశ్రా నేడు తెలియజేశారు.

శ్రీ దేవానంద అమత్ తదితరులు వేసిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ యీ సంవత్సరంలో మూడవ త్రైమాసకాలంలో సిమెంటు పరిశ్రమకు అవసరమైన వాగన్లలో 91 శాతం సరఫరా చేసినట్లు తెలియజేశారు.

శ్రీ కులకర్ణి, శ్రీ కృష్ణకాంత్ తదితరులువేసిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ ఆయిదవ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వ ప్రయివేటు రంగాలకు అవసరమైన వాగన్‌లను సరఫరా చేయటానికి కృషి జరుగుతోందని అన్నారు.

విద్యుత్ సిబ్బంది వేతనాల సవరణ: బోర్డు అధ్యక్షుడు శ్రీనివాసరావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 3 : విద్యుత్ ఉద్యోగుల వేతనాల సవరణకు సంబంధించి విద్యుచ్ఛక్తి బోర్డు కొన్ని నిర్ణయాలకు వచ్చిన దశలో శ్రీ కామేశ్వరరావు ఆత్మాహుతికి పూనుకోవడం దురదృష్టకరమని విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు శ్రీ కె. వి. శ్రీనివాసరావు పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆయన పట్ల గౌరవ సూచకంగా నవంబర్ 30న రాష్ట్రంలోని బోర్డు కార్యాలయాలన్నిటినీమూసివేశారనీ, ఆయన కుటుంబానికి రూ. 5000, ఆయన అంత్యక్రియలకు రు. 500 బోర్డు మంజూరు చేసిందనీ శ్రీ శ్రీనివాసరావు తెలిపారు.

శ్రీ కామేశ్వరరావు విద్యుచ్ఛక్తి బోర్డు మాజీ ఉద్యోగి విద్యుత్తు ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి. అయితే ఈ సంఘం గుర్తించబడినదికాదు.

శ్రీ కామేశ్వరరావు నవంబరు 29 మధ్యాహ్నం నుమూరు 3–30 గంటలకు ఆత్మాహుతి చేసుకొనడానికి ముందు అదే రోజు మధ్యాహ్నం 3–10 గంటల ప్రాంతంలో విద్యుత్ బోర్డు అధ్యక్షునికి ఒక లేఖ వంపారు. బోర్డులోని గుమాస్తాలకు, ఇతర సిబ్బందికి వేతనాల బోర్డు స్కేళ్లను అమలు పరచనందున, విద్యుత్ సౌధలోని కమిటీ హాలువద్ద ఆత్మాహుతి చేసుకొనగలనని ఆ ఉత్తరంలో ఆయన పేర్కొన్నారు. అంత బోర్డు అధ్యక్షుడు కార్యదర్శిని, సభ్యుల (అకౌంట్స్)ను పిలిచి, పోలీసులకు తెలియజేయవలసిందిగా కార్యదర్శిని కోరారు. ఈ లేఖను గురించి పోలీసులకు కార్యదర్శి పోన్ చేశారో, లేదో, శ్రీ కామేశ్వరరావు నుమూరు 3.30 గంటలకు బోర్డు అధ్యక్షుని ఆఫీసు గది ముందులోని వరండాలోనికి ఆకస్మాత్తుగా వచ్చి, తన బట్టలకు నిప్పు ముట్టించాడు. అప్పుడాతనికి సమీపంగా ఉన్న బంట్రోతులు, పొరసంబంధ అధికారి మంటలను ఆర్పివేయగలిగారు. శ్రీ కామేశ్వరరావును ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చడం, ఆయన ప్రాణాన్ని రక్షించడానికి ఎంత ప్రయత్నం జరిగినప్పటికీ ఆయన మరణించడం జరిగింది.

తమ సిబ్బంది వేతనాల స్కేళ్లను సవరిస్తూ, విద్యుచ్ఛక్తి బోర్డు నిర్ణయం తీసుకొనడానికి దారితీసిన పరిస్థితులను శ్రీ శ్రీనివాసరావు ఈవిధంగా వివరించారు.

వేతనాల సంఘం స్కేళ్లను దృష్టిలో పెట్టుకుని, ఆపరేషన్ నార్మలైజేట్ సిబ్బందికి, వర్క్ చార్జిడ్ ఎన్. ఎం. ఆర్. సిబ్బందికి 1969 ఏప్రిల్ 1 నుంచి వేతనాలను 69లో బోర్డు సవరించింది. మిగిలిన సిబ్బందిలో పరిపాలనా విభాగం ఉద్యోగులు, గుమాస్తాలు, అకౌంట్స్, సాంకేతిక సిబ్బంది ఉన్నారు. వీరంతా యిటీవల వరకు డివ్యూటేషన్‌లో ఉన్న ప్రభుత్వోద్యోగులు. ప్రభుత్వం తన ఉద్యోగులకు సవరించే వేతనాలను, ఇతరవెన్నులను బోర్డు యీ ఉద్యోగులకు యిస్తూంది. ఇలాంటి అఖిల సవరణ యీ ఉద్యోగులకు 1969లో జరిగింది. ఆ తర్వాత ప్రభుత్వం తన ఉద్యోగులకు పెంచుతూ వచ్చిన కరువుభత్యాన్ని బోర్డు ఈ ఉద్యోగులకుకూడా యిస్తూ వచ్చింది. ఈ ఉద్యోగుల సర్దీసులను 1973 అక్టోబరు 1వ తేదీనుంచి బోర్డుకు బదలీ చేస్తూ, నవంబరులో ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. అంటే ఉద్యోగులకు చెందిన వివిధ సంఘాలు చేసిన విజ్ఞప్తుల ఫలితంగా, బోర్డుకు ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసుల బదలీ అంతవరకు వేతనాలను సవరించవచ్చునన్న ఉద్దేశ్యంతో బోర్డు చర్చలు జరిపి, ఒక సంప్రదింపుల సంఘాన్ని గత అక్టోబరు 2వ ఏర్పాటుచేసింది. ఈ సంఘం స్వర్గీయ శ్రీ కామేశ్వరరావుసహా పలువురు సిబ్బంది ప్రతినిధులతో చర్చలు జరిపింది.

శ్రీ కామేశ్వరరావు గత అక్టోబరు 26న నిరాహార దీక్ష ప్రారంభించారు. బోర్డు అధ్యక్ష, కార్యదర్శులతో కేంద్ర కార్మిక ఉపమంత్రి చర్చలు జరిపిన తర్వాత, అక్టోబర్ 30న ఆయన దీక్షను విరమించారు. సిబ్బంది వేతనాలను సవరించే విషయమై బోర్డు తీవ్రంగా ఆలోచిస్తున్నదనీ, అందువల్ల ఆలాంటి చర్యలకు దిగవద్దనీ శ్రీ కామేశ్వరరావుకు సలహా యిచ్చారు. తర్వాత ఆయన నవంబర్ 24న బోర్డు అధ్యక్షునితోను, ఇతర అధికారులతోను చర్చలు జరిపారు. సమిష్టి సంప్రదింపుల మండలి సూచనలను దృష్టిలో పెట్టుకుని, వేతనాల సవరణపై బోర్డు నవంబరు 29న ఖరారు యానికి వచ్చింది. బోర్డులో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను అక్టోబరు 1 నుంచి బోర్డుకు బదలీ చేసినందున, సిబ్బంది వేతనాలను అక్టోబరునుంచి సవరించాలని బోర్డు భావించింది. ఈ విధంగా ఉత్తర్వులు జారీచేయడానికి ముందే– నవంబర్ 29నే శ్రీ కామేశ్వరరావు ఆత్మాహుతికి పూనుకున్నారు. ఇది ఎంతో దురదృష్టకరమైన సంఘటన.

సోవియెట్ పార్టీ శాంతి కృషికి బ్రెజ్నేవ్ యాత్ర దృష్టాంతం

మాస్కో, డిసెంబరు 3 : సోవియట్ కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన శాంతిసాధన కార్యక్రమం సాఫల్యానికి తీవ్రంగా జరుగుతున్న కృషిలో పార్టీ అధినేత శ్రీ బ్రెజ్నేవ్ భారత్ సందర్శన మంచి స్పష్టమైన దృష్టాంతమని నిన్న యిక్కడ పత్రికలలో వచ్చిన తాజా సంపాదకీయ వ్యాఖ్యలు పేర్కొన్నాయి.

సోవియట్– భారత్ సంబంధాలు, సోషలిస్టు దేశాలు, కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాల ప్రధాన ప్రయోజనాలు ఒక్కటేనని నిర్ద్వంద్వంగా ఋజువు చేస్తున్నాయని సోవియట్ పార్టీ పత్రిక "ప్రావ్దా" పేర్కొన్నది.

భవిష్యత్తులోకి తొంగి చూడడానికి, కొంతవరకు ఉభయ దేశాల ప్రయోజనాలకు అనుగుణంగా భవిష్యత్తును దిద్దుకునేందుకు పథకం వేయడానికి అస్కార మిచ్చేటంతగా సుస్థిరత్వం, పరస్పర విశ్వాసాల దశకు భారత్, సోవియట్ యూనియన్ సంబంధాలు చేరుకున్నాయని "సెల్స్కాయాజిజన్" అనే పత్రిక పేర్కొన్నది.

శ్రీ బ్రెజ్నేవ్ యాత్ర తెనివిన్న శాంతి విధానం పాటించిన విశిష్టమైన మరొక విజయమని యువజన పత్రిక "కోమ్‌సొమోల్స్కాయా ప్రావ్దా" అభివర్ణించింది.

ఢిల్లీలో సంతకాలు జరిగిన పత్రాల పాఠాలను కేంద్ర మాస్కోలోని వార్తా పత్రికలు మొన్న ప్రచురించాయి. ఈ ఒప్పందాలు వివిధ రంగాలలో పరస్పర సహకారానికి సంబంధించి ప్రధానమైన మార్గాలను నిర్ణయించడానికి ఉపయుక్తమైనవని ప్రావ్దా పేర్కొన్నది.

కరాచీలో 2 బ్యాంకులు ధ్వంసం

కోపోద్రిక్తులయిన గుంపుల చర్య

కరాచీ, డిసెంబర్ 3: కోపోద్రిక్తులయిన గుంపులు మొన్న యిక్కడ రెండు బ్యాంకులను ధ్వంసం చేసి, వాహనాలను తగులబెట్టారు. మొన్నటికి ఆరు రోజులుగా యిక్కడ "పెట్రోలు దొమ్మీ"లు సాగుతున్నాయి.

పెట్రోలు ధరల పెరుగుదల వల్ల బస్సు వార్జీలు పెరిగినందువల్ల ప్రజ్వరిల్లిన ఈ ఆల్లర్లలో ఒక యువకుడు మరణించాడు. 3 వందల మందికి పైగా పోలీసులు గాయపడ్డారు. ఇందులో ఒకరికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

హరిజన యువకుని చిత్రహింస : 8 మంది అరెస్టు

కాకినాడ, డిసెంబరు 3 : మోరుకూరు గ్రామానికి చెందిన కొమ్మనపల్లి సుబ్బారావు అనే హరిజన యువకుని చిత్రహింస పెట్టారనే ఆరోపణపై మండపేట పోలీసు స్టేషన్ ఇలాకాలో నిన్న ఉదయం సూర్యారావు అనే

(మిగతా 6 కాలంలో)

ఎన్నికల ప్రచారంలో పెట్రోలు వాడకంపై ఆంక్షలకు సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 3 : లోక్‌సభకు, శాసనసభలకు జరిగే ఎన్నికల ఖర్చులు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలనీ, దేశంలో నూనె కొరత వున్న దృష్ట్యా ఎన్నికల ప్రచారంలో పెట్రోలు వాడకంపై ఆంక్షలు విధించాలనీ రాజ్యసభలో నేడు అన్ని పక్షాల సభ్యులూ గట్టిగా కోరారు.

ఎన్నికల సంస్కరణలపై పార్లమెంటు సభ్యుల సంయుక్త సంఘం సమర్పించిన నివేదికపై ప్రభుత్వం గైకొన్న నిర్ణయాల దృష్ట్యా పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే ఒక బిల్లు ప్రతిపాదించటం జరుగుతుందని న్యాయశాఖ సహాయ మంత్రి శ్రీ నితిరాజసింగ్ తెలియజేశారు.

చెరకు ధర పెంపుదలకు జాతీయ సదస్సు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిశంబరు 3 : పంచదార పరిశ్రమను వెంటనే జాతీయం చేయాలనీ పంచదార చెరకు ధర కనీస ధర క్వింటాలుకు 15 రూపాయలుగా ఉండేటట్లు చూడాలనీ పంచదార చెరకు పై జరిగిన జాతీయ సదస్సులో నేడు వక్తలు గట్టిగా విజ్ఞప్తి చేశారు.

పంచదార చెరకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ జెండా సింగ్ నాయకత్వాన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, పంజాబ్, బీహార్, మహారాష్ట్ర తమిళనాడులకు చెందిన 13 మంది ఎం. పి.లు గల సంఘం యీ సదస్సును ఏర్పాటు చేసింది.

దేశంలో ప్రస్తుతంగల పంచదార విక్రయ పద్ధతిని కూడా మార్చాలని యీ సదస్సు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం ఉన్న లెవీ పంచదార, స్వేచ్ఛా విపణి పంచదార విక్రయాలకు మారుగా, చెరకు ఉత్పత్తిదారులకు ఎక్కువ ధర చెల్లించే ప్రాతిపదికపై దేశవ్యాప్తంగా ఒకే ధరతో పంచదారను విక్రయించాలని కూడా యీ సదస్సు విజ్ఞప్తి చేసింది.

అటు ఉత్పత్తిదారులను, యిటు విని మయదారులను కూడా పంచదార కర్మాగారాలు మోసం చేస్తూ భారీ లాభాలు సంపాదిస్తున్నాయని యీ సదస్సు ఒక తీర్మానంలో విమర్శించింది. సదస్సు చేసిన తీర్మానాలను ప్రధానికి సమర్పించగలమని సదస్సుకు అధ్యక్షత వహించిన శ్రీ జెండా సింగ్ తెలియజేశారు.

—:o:—

బెంగుళూరు, డిశంబరు 3 : బెల్గాం పట్టణంలో కన్నడంలో పేర్లు వ్రాయబడివున్న బోర్డులను తొలగిస్తూ దవుర్జన్యానికి దిగిన మూకలను చెదరగొట్టడానికి పోలీసులు నేడు రెండు భాష్పవాయువు గోళాలను ప్రయోగించారు.

సైగాన్‌వద్ద పెట్రోలు నిల్వలు వియత్కాంగ్‌లచే ధ్వంసం

సైగాన్, డిసెంబర్ 3: సైగాన్ వెలుపల గం దక్షిణ వియత్నాం అంతటికీ పెద్దదైన పెట్రోలు సరఫరా డిపోకు చెందిన భారీనిల్వలపై వియత్కాంగ్ గెరిల్లాలు నేడు వేరుగా దెబ్బతీశారని సైనిక ప్రతినిధి తెలిపారు.

సైగాన్‌నది అవతలనుంచి ప్రయోగించబడిన శతఘ్ని గోళాలు, రాకెట్‌లు కనీసం అయిదు నిల్వ టాంకులను దెబ్బతీశాయని ప్రాథమిక వార్తలు తెలుపుతున్నాయి.

దానివల్ల రేగిన మంటలు మొత్తం 28 టాంక్‌లకు విస్తరిల్లగా వది లక్షల గాలన్‌ల కన్నా హెచ్చుగా యింధనం నాశనమైపోయింది.

దక్షిణ వియత్నాంలో 60 శాతం పౌర అవసరాలు తీర్చే షెల్ సంస్థ నిల్వలు యీ దెబ్బతిన్న వాటిలో ప్రధానమైనవి.

మంటలను అదుపు చేయడానికి విమానాలను, అగ్నిమాపక యంత్రాలను ఉపయోగించడం జరిగింది. మంటలపక్క నున్న ఎస్సో, కాల్‌టెక్స్ డిపోలకు విస్తరిస్తాయని భయపడడం జరిగిందని సైనిక వర్గాలవారు అన్నారు.

సైనిక విమానాల యింధనం లాలాకు కొన్ని నిల్వలు కూడా నాశనమైనాయని షెల్ వర్గాల వారు తెలిపారు.

సైగాన్‌లో పెట్రోలు విక్రయాన్ని నిషేధిస్తూ సైగాన్ సైనిక గవర్నర్ వెంటనే ఉత్తర్వులు చేశారు.

—:o:—

భోపాల్, డిశంబర్ 3 : గ్వాలియర్ పట్టణంలో నేడు మామూలు పరిస్థితి నెలకొన్నది. అందుచేత ఈ రాత్రి కర్ఫ్యూ విధించబోరని తెలిసింది.

(4 వ కాలం తరువాయి)

ఆయనతో సహా 8 మంది యువకులను పోలీసులు అరెస్టుచేశారు.

శరీరం బాగాకాలిన పరిస్థితిలో హరిజన యువకుడిని నవంబర్ 29 న మండపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. అతడు ఇప్పుడు కోలుకొంటున్నట్లు తెలిసింది.

పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎ. పి. రాజన్, డి. ఎస్. పి. శ్రీ ఆర్. రుక్మారావు, ఇతర అధికారులు సంఘటన జరిగిన స్థానాన్ని ఆసుపత్రిని సందర్శించారు.

ప్రాంతీయ భాషా పత్రికల పాత్ర: రాష్ట్రపతి హితవు

న్యూఢిల్లీ, డిశంబరు 3 : ప్రజలకు విషయాలను వివరించవలసి ప్రజాభిప్రాయాన్ని సరయిన మార్గంలో మలచి, తద్వారా మార్పుకు మార్గాలు చూపడం ప్రాంతీయ భాషలలో గల పత్రికల కర్తవ్యంగా రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

ప్రెస్స్ ఆఫ్ ఇండియా గ్రూప్‌వారి హిందీ పత్రిక నవభారత్ టైమ్స్ రజతోత్సవ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగించారు. భారత్‌వంటి దేశంలో వార్తాపత్రికలకు బృహత్తర బాధ్యత కలదని ఆయన అన్నారు.

ఆర్థిక స్వాతంత్ర్య స్వరూపంలో తీవ్రమైన పరిణామం రావాలని ప్రజలు అభివృద్ధి పథకాలలో ఉత్సాహంతో పాల్గొనడం ద్వారా అది సాధ్యం కాగలదని శ్రీగిరి అన్నారు.

యిటీవలి కాలంలో ప్రాంతీయ భాషలలో వార్తాపత్రికలు పెరుగుతున్నందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు. అవి ఆంగ్ల పత్రికలను కూడా సంఖ్యలో, చదువరులలో అధిగమిస్తున్నాయి. కొత్తగా విద్యాధికులయిన వారిని అవి ఆకర్షిస్తున్నాయన్నారు.

ఉన్నత విద్య గావించిన వారిపై ఆంగ్ల పత్రికల ప్రభావం ఉంటుందన్నారు.

అయితే ప్రాంతీయ భాషలకు సంబంధించిన పత్రికలు సమాచారం అందజేయడానికి ముఖ్యమయిన మార్గంగా ఉన్నాయి. పట్టణాలైన, స్వతంత్రమైన ప్రాంతీయ భాషల పత్రికలు ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబింపజేయవచ్చు.

భారతదేశానికి అధికార భాష హిందీగా ఉంటుందని విశ్వసించేవారిలో తాను ఒకడినని రాష్ట్రపతి అన్నారు.

పరస్పర సదవగాహనతో నిరవధిక వారితో హిందీ ప్రచారం సాగాలన్నారు. ఈ విషయంలో మహాత్మాగాంధి ఆదర్శాన్ని అనుసరించడం అవసరమని శ్రీ గిరి పేర్కొన్నారు.

మునిసిపాల్టీలకు నూరు శాతం గ్రాంటుయివ్వాలి

విజయవాడ, డిశంబరు 3 : పురపాలక సంఘాలకు నూరు శాతం గ్రాంటులు చెల్లించకపోతే ఉపాధ్యాయులకు సక్రమంగా జీతాలు చెల్లించే సమస్యకు శాశ్వత పరిష్కారం ఉండదని శ్రీ ఎం. బాలకృష్ణమ్మ, శ్రీ ఎస్. రామకృష్ణయ్య ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించవలసిందిగా గవర్నరు సలహాదారు శ్రీ సరీన్‌కు విజ్ఞప్తి చేశారు.

—:o:—

డా. దినకర్‌కు జ్ఞానపీఠ అవార్డు బహూకరణ

